ప్రజాశక్తి
ఆదివారం 6 ఏప్రిల్ 2025
8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

ఈదురు గాలులు.. వర్షం

◆ పలుచోట్ల కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు ◆ నువ్వులు, అరటి పంటకు నష్టం
◆ ఒక్కసారిగా మారిన వాతావరణం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో
అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో శనివారం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా గ్రామీణ మండలాలైన యలమంచిలి, కశింకోట, అచ్యుతాపురం, బుచ్చయ్యపేట, కె.కోటపాడు, కోటవురట్ల, నక్కపల్లి, దేవరాపల్లి ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షం కురిసింది. ఈ అకాల వర్షంతో కొన్నిచోట్ల నువ్వులు, అరటి పంటకు నష్టం వాటిల్లింది. విశాఖ నగరం సహా పలుచోట్ల చెట్లు నేలకొరిగాయి. దేవరాపల్లి మండలంలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విశాఖ నగరం ఒక్కసారిగా 'కూల్..కూల్'గా మారిపోయింది. ఇప్పటి వరకూ మండుటెండలు జనాన్ని ఇబ్బందులకు గురిచేశాయి. శనివారం చల్లని గాలులు వీయడంతో వారంతా కాసింత ఉపశమనం పొందారు. పలుచోట్ల ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచాయి. ఎంవిపి.కాలనీ, గాజువాక ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి.

నక్కపల్లి మండలం చీడిక కొత్తూరులో నేలమట్టమైన అరటి పంట

దక్షిణ అండమాన్‌లో ఉపరితల ఆవర్తనం

దక్షిణ అండమాన్, పరిసర ప్రాంతాల్లో రెండు రోజుల క్రితం ఏర్పడిన ఉపరితల ఆవర్తనంతో శనివారం నాటికి బంగాళాఖాతం దాని పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం విస్తరించింది. మరోవైపు ఉత్తర - దక్షిణ ద్రోణి ఉత్తర మధ్య మహారాష్ట్ర నుంచి ఉత్తర తమిళనాడు వరకూ అంతర్గత కర్నాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, యానాంల్లో ఆగ్నేయ, నైరుతి గాలులు వీస్తున్నాయి. దీని ఫలితంగా పలుచోట్ల ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురియనున్నాయి. శని, ఆదివారాల్లో ఈ వాతావరణం కొనసాగుతుందని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురుస్తాయని తెలిపారు.

సదస్సులో మాట్లాడుతున్న కిషోర్ కుమార్

రాజ్యాంగమే దేశానికి రక్ష

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాజ్యాంగమే భారతదేశాన్ని సెక్యులర్ దేశంగా కాపాడుతూ వస్తోందని, మన జీవితాలలో అది ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని ఎస్‌సిజెడ్‌ఐఇఎఫ్ సంయుక్త కార్యదర్శి జి.కిషోర్ కుమార్ అన్నారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ విశాఖపట్నం డివిజన్ ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం'పై జ్యోతిరావుపూలే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతులను పురస్కరించుకుని విశాఖలో శనివారం సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగం మనకు ప్రసంగ స్వాతంత్ర్యం, మతాన్ని ఆచరించుకునే స్వేచ్ఛ, యూనియన్లు ఏర్పరచుకునే హక్కు, సమానత్వాన్ని అందించిందని తెలిపారు. రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని తెలిపారు. అందులోని కీలకాంశాలను తెలియజేశారు. ప్రస్తుత పాలకుల విధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. చదువుకున్నవారు ఈ ప్రమాదకర ధోరణుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల పరిరక్షణ కోసం పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఐసిఇయు అధ్యక్షులు ఎం.కామేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఐసిఆర్ఇఎ సంయుక్త కార్యదర్శి డాక్టర్ కళాధర్, ఎల్ఐసి ఒబిసి ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు బి.గణపతి రాము, బి.శ్రీనివాసరావు, ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ మహిళా కన్వీనర్ సూర్యప్రభ, ఐసిఇయు విశాఖపట్నం డివిజన్ జనరల్ సెక్రటరీ జి.వరప్రసాద్ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

▶ వార్త 8లో..

126 కిలోల గంజాయి స్వాధీనం

▶ వార్త 3లో..

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

▶ వార్త 7లో..

వేధింపులు తాళలేక
విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - కశింకోట : ప్రేమ పేరిట వేధింపులు తాళలేక అనకాపల్లి జిల్లా కశింకోట మండలం నర్సింగబిల్లి జంగాల కాలనీకి చెందిన పదో తరగతి విద్యార్థిని పిల్లబోయిన బ్యూలా (15) తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ లక్ష్మణరావు కథనం ప్రకారం.. స్థానిక హైస్కూల్‌లో చదువుతున్న బ్యూలాను ఆమె ఇంటికి సమీపంలోనే ఉంటున్న యువకుడు ప్రేమించానంటూ వేధించసాగాడు. విషయం తెలిసి ఆ ఊరి పెద్ద మనుషులు కూడా ఆ యువకున్ని హెచ్చరించారు. పద్ధతి మార్చుకోవాలన్నారు. అయినప్పటికీ యువకునిలో మార్పు రాకపోగా మరింతగా వేధింపులు పెరిగాయి. దీంతో మనస్తాపం చెందిన బ్యూలా శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు ఆమె తండ్రి వరహాలరావు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేధింపులకు

బ్యూలా (ఫైల్ ఫొటో)

గురిచేసిన యువకుని కోసం పోలీసులు గాలిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

కల్యాణ మండపం లీజు బకాయి రూ.15 లక్షలు

అధికారులను ముప్పతిప్పలు పెడుతున్న జనసేన నేత

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జనసేన దక్షిణ నియోజకవర్గానికి చెందిన ఓ నాయకుడు ప్రసిద్ధి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి చెందిన కల్యాణ మండపాన్ని లీజుకు తీసుకొని ఆరు మాసాలుగా లీజు బకాయి చెల్లించకుండా దేవస్థానం అధికారులను ముప్పతిప్పలకు గురి చేస్తున్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనసేనకు చెందిన నేత కావడం వల్లే ఇంతలా వ్యవహారం నడుస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం దత్తత దేవాలయంగా అంబికా బాగ్ ఉంది. జగదాంబ జంక్షన్‌లో ఉన్న అంబికా బాగ్ దేవాలయంలో కల్యాణ మండపం ఉంది. దీన్ని జనసేన పార్టీకి చెందిన నాయకుడు ఒకరు నెలకు రూ.2.5 లక్షలు లీజు చెల్లించడానికి అంగీకరిస్తూ మూడేళ్ల కాలానికి లీజుకు తీసుకున్నారు. దాదాపు ఏడాది పాటు లీజు సక్రమంగా చెల్లించారు. ఆ తర్వాత లీజు సొమ్ము సక్రమంగా చెల్లించలేదు.

అంబికాబాగ్ కల్యాణ మండపం

అధికార అండతోనే..

గతంలో అప్పటి అధికార పార్టీ వైసిపిలో ఉండే శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం అంబికా బాగ్ కల్యాణ మండపాన్ని లీజుకు ఇచ్చారు. ఆ సమయంలో సింహాచలం కుమారుడే ఆ కల్యాణ మండపాన్ని లీజుకు తీసుకున్నారు. తదుపరి రాష్ట్రంలో వైసిపి పాలన పోయి కూటమి ప్రభుత్వం రావడం, అంతేకాకుండా కూటమిలో భాగస్వామిగా మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

కల్యాణ మండపం లీజు బకాయి రూ.15 లక్షలు

ఉన్న జనసేనకు చెందిన సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికకావడం వంటి రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతో ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉండాలని, అధికార పార్టీలో ఉండాలనే ఆలోచనతో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం తన అనుచరులతో వైసిపిని వీడి జనసేనలో చేరారు. అదే సమయంలో ఆమె కుమారుడు కూడా జనసేన తీర్థం పుచ్చుకున్నారు. అంతే, అప్పటినుంచి కల్యాణ మండపానికి నెలవారీ చెల్లించవలసిన అద్దె చెల్లించడం మానేశారు. ఈ విధంగా ఆయన బకాయి ఉన్న అద్దె రూ.15 లక్షలకు చేరింది. ఈ నేపథ్యంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కె.శోభారాణి ఇటీవల లీజుదారుకు నోటీసు ఇచ్చారు. తక్షణం లీజు బకాయి చెల్లించాలని లేకుంటే లీజు రద్దు చేస్తామని ఆ నోటీసులో హెచ్చరించారు. అయినప్పటికీ ఆయన ఏమాత్రమూ చలించలేదు. అధికార పార్టీ నాయకులతో అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అధికారులు ఇప్పుడు సందిగ్ధంలో పడ్డారు.

సముద్ర దినోత్సవంలో పాల్గొన్న పోర్టు ఛైర్మన్ అంగముత్తు

ఘనంగా సముద్ర దినోత్సవం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : 62వ జాతీయ సముద్ర దినోత్సవాన్ని విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు సముద్ర యాత్రికుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళ్లరించారు. అనంతరం పోర్ట్ టగ్ ఫ్లోటిల్లా ఇచ్చిన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నౌకాయాన, సముద్ర రవాణా రంగాలు దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పోర్ట్ డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే, ఇండియన్ కోస్ట్‌గార్డ్ డిఐజి రాజేశ్ మిట్టల్, హెచ్ఐఎంటి ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కస్టమైజ్డ్ కూలింగ్ ఎసిల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రతి ఏటా వేసవి కాలంలో విద్యుత్ వినియోగం, డిమాండ్ పెరుగుతోందని సామ్‌సంగ్ ఎయిర్ కండిషన్ విభాగం హెడ్ ఆదిత్య బబ్బర్ అన్నారు. తమ తాజా ఆవిష్కరణ అయినటువంటి కస్టమైజ్డ్ కూలింగ్ ఎసిలను విశాఖలోని స్టోర్‌లో ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవి నెలల్లో ఎయిర్ కండిషనర్ల వాడకం పెరుగుతుందన్నారు. చల్లదనానికి మారుపేరుగా సామ్‌సంగ్ తాజా ఎయిర్ కండిషనర్లు నిలుస్తున్నాయని తెలిపారు. మెరుగైన విద్యుత్ పొదుపుతో నిరంతరాయ సౌకర్యాన్ని ఇవి అందిస్తాయని పేర్కొన్నారు.

ఎన్‌టిఆర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు డాక్టర్ నందమూరి తారకరామారావు జయంతిని తెలుగు జాతి ఆత్మగౌరవ దినోత్సవంగా ప్రకటించాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి.రామ్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎన్‌టిఆర్ ఆత్మగౌరవ దినోత్సవ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇప్పటికే గిడుగు వెంకట రామమూర్తి, పింగళి వెంకయ్య, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు, గౌతు లచ్చన్న తదితరుల జయంతి కార్యక్రమాలను ప్రభుత్వ కార్యక్రమంగా చేస్తున్నారని తెలిపారు.

అభివృద్ధిలో స్థానికుల ఉపాధి ఎక్కడ ?

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జరిగిన, జరుగుతున్న అన్యాయంపై ప్రజలు మాట్లాడనంతకాలం, ఐక్యంగా కదిలి ఎదిరించనంతకాలం పాలక పార్టీలకు, అవి ప్రాతినిధ్యం వహిస్తున్న పెట్టుబడిదారీ వర్గాల ప్రయోజనాలకు ఎదురుండదు. పీడిత ప్రజలంతా విడివిడిగా ఉండాలని అవి కోరుకుంటాయి. చీలిపోయి ఉండేలా పాచికలు వేస్తాయి. ఆ పాచికల వెనుక పాపం తెలియని ప్రజలు కోపం బదులు నిస్సహాయతతో బతుకుతున్నారు. విశాఖపట్నం - చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ (విసిఐసి)లో భాగంగా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఎపిఐఐసి) నక్కపల్లి మండలంలో భూములు సేకరించింది. రైతుల జిరాయితీ భూములకు పరిహారమిచ్చి అందులోని కొబ్బరి చెట్లకు ఐదు వేలు చొప్పున ఇస్తామని రూ.1500, అంతకంటే తక్కువ చెల్లించింది. జిరాయితీ భూములతో సమానంగా డి పట్టా భూములకు నష్ట పరిహారం చెల్లించాలని చట్టం చెబుతున్నా కోతపెట్టి పరిహారం ఇచ్చింది. డి పట్టా భూముల్లోని చెట్లకు నష్టపరిహారం ఇవ్వనేలేదు. పేదల సాగులోని భూములకు పరిహారం చెల్లించకుండానే భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. తరలించాల్సిన గ్రామాల్లోని కుటుంబాలన్నింటినీ గుర్తించి పరిహారం పూర్తిగా చెల్లించలేదు. మేజర్లకు ప్యాకేజీ ఎంత చెల్లిస్తామనేది చెప్పలేదు. భూములు, ఇళ్ల, ఉపాధి పోయిన బాధితులంతా పరిహారం కోసం తిరుగుతుంటే ప్రభుత్వం నిర్వాసితులను వదిలి ప్రయివేటు మిట్టల్ స్టీల్‌కు భూముల కేటాయింపు నుంచి తాజాగా డిఎల్ పురంలో క్యాప్టివ్ పోర్టు వరకూ ఆమోద ముద్ర వేస్తూ ముందుకు సాగుతోంది.

ప్రజలకు ఉపాధి, ఉద్యోగ భ్రమలు కల్పించి, పరిశ్రమాధిపతులకు భూములు కేటాయించి కోట్ల విలువైన రాయితీలను ప్రభుత్వం ఇస్తోంది. భూములు పోయినవారంతా ఉపాధిలేక వీధినపడుతున్నారు.

ప్రభుత్వ రాయితీలతో పరిశ్రమలు పెట్టుకున్న పారిశ్రామికవేత్తలు కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు. పరవాడ ఫార్మా, అచ్యుతాపురం సెజ్ వరకు జరిగింది ఇదే. ప్రభుత్వం చెబుతున్న అభివృద్ధిలో నష్టపోయిన ప్రజలకు కలిగిన లాభం శూన్యమే. పరిశ్రమలతో ప్రజలకు వచ్చేది ఉపాధి కాదు, కాలుష్యంతో జబ్బులు. ఎన్‌టిపిసి నుంచి ఫార్మా, హెటిరో డ్రగ్స్, డెక్కన్ కెమికల్స్ ప్రాంతాల్లో సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేయడానికి ఇష్టపడ్డంలేదు. తాగునీరు సరఫరా చేయడానికి ముందుకురావడంలేదు. అర్హతకు తగిన ఉద్యోగం స్థానికులకు ఇవ్వడంలేదు. ఇవన్నీ తెలిసిన ప్రభుత్వం ప్రజలకు భ్రమలు కల్పించేందుకు మిట్టల్ స్టీల్‌తో వేలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయని డప్పు కొడుతోంది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయింపు, సెయిల్‌లో విలీనంపై తమ భాగస్వామ్య ప్రభుత్వం ఎన్‌డిఎపై ఒత్తిడి చేయని కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో అన్ని అనుమతుల జారీకి మిట్టల్‌ను భుజానవేసుకుంది.

పరిశ్రమల్లో నిర్వాసిత కుటుంబాల్లో ఎంతమందికి ఉద్యోగాలు లభించాయో ప్రభుత్వాలు సమీక్షించడంలేదు. భూములు, రాయితీలు ఇవ్వడమేగానీ స్థానికుల ఉపాధి ఊసెత్తడంలేదు. మిట్టల్ స్టీల్ పరిశ్రమతో వేలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయని చెబుతున్న మాటల్లో ఎంత నిజముందో వెయ్యి ఎకరాలను రూపాయి చొప్పున కేటాయించిన బ్రాండిక్స్ గురించి తెలిసిన వారికి అర్థమవుతుంది. 60 వేల మందికి ఉపాధి కల్పిస్తామని 25 వేల మందికి కూడా కల్పించకుండా, ఇచ్చిన భూమిని ఇతర కార్యక్రమాలకు వినియోగించడానికి అధిస్తాన్‌ను తెరమీదకు తీసుకొచ్చిన బ్రాండిక్స్ చరిత్ర ప్రజలకు తెలియనదికాదు. మోసగిస్తున్న ప్రభుత్వాలను బాధిత ప్రజలు నిలదీయనంతకాలం పరిస్థితిలో మార్పు రాదు.

బంగారు తాళిబొట్టు, పట్టుచీర అందజేత

తాళిబొట్టు, చీర అందజేస్తున్న నాగరాజు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తానని జివిఎంసి 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. శనివారం గొల్లలపాలెం ప్రాంతంలో నవ వధువు ప్రత్యూషకు బంగారు తాళిబొట్టు, పట్టు చీర, పసుపు కుంకుమలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా వారికి అందుబాటులో ఉంటూ ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రూప, శాలివాహన్, బుజ్జి, సూరాడ అప్పారావు, కందుల కేదార్నాథ్, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **TRIVENI VADDADI,** W/o SIVARAMA GOPAL GANTA previously called TRIVENI GANTA, now changed my name from TRIVENI GANTA to TRIVENI VADDADI. Henceforth I will be called as **TRIVENI VADDADI** for all purposes.

మహారాజశ్రీ గాజువాక 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No. 4/25 O.S.No. 37 / 2016

బిట్వీన్:
శ్రీ బంగారమ్మ ఆలయ అభివృద్ధి సంఘం నాతయ్యపాలెం, Rep. by its President పి.ఎలిమినాయుడు . . . పిటీషనర్సు
అండ్:
కాటూరి విజయశ్రీ మరియు ఇతరులు . . . రెస్పాండెంట్స్

పిటిషనర్ నోటీసు

రెస్పాండెంట్ నెం.11
R-11: శ్రీమతి కాటూరి గ్రేస్ బ్యూలా, భర్త పల్లపాటి విజయ్‌కుమార్, Flat No. 150/151, ఫేజ్-2, ఎస్.టి.బి.ఎల్. సత్తివానిపాలెం, నరవ గ్రామము, పెందుర్తి మండలం, విశాఖపట్నం.-27
R-12: శ్రీమతి కాటూరి జాయ్ ప్రిస్సిల్లా, భర్త బండ్రపల్లి సతీష్‌బాబు, డో.నెం. 13-23-59, నియర్ సత్తమ్మ పల్లి టెంపుల్ భానోజీకోలనీ, గాజువాక గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం-26.
R-13: బగాతి దిలీప్‌కుమార్, తండ్రి బగాతి శ్రీనివాసరావు, డో.నెం. 2-83, ఎ.ఎం.ఎ.యల్.కాలేజీదరి, తుంపాల శివారు, కొత్తూరు గ్రామము, అనకాపల్లి మండలం, అనకాపల్లి జిల్లా.

పై నెంబరు దావాలో వాది అయిన శ్రీ బంగారమ్మ ఆలయ అభివృద్ధి సంఘం Rep. by its ప్రెసిడెంట్ పి.ఎరిమినాయుడు, మీపై I.A. 4/2025 అను పిటిషన్‌ను, O.1 R.10 C.P.C. ప్రకారం మిమ్ములను ప్రతివాది నెం. 11 టు 13గా ఇంప్లీడ్ చెయ్యమని దాఖలు చేయ్యగా శ్రీకోర్టు వారు మీ హాజరు కొరకు తేది: 8-4-25కు వాయిదా వేసియున్నారు. కావున పై దినమున మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను తెలుపకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించడునని తెలియచేయడమయినది.

(By Order of the Hon'ble Court)
B.YASODHARA VEDAMANI
K.V.RAMANA, Advcoates, Gajuwaka, Visakhapatnam.
Cell : 92466 21519, 92488 09471

IN THE COURT OF THE VI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD
O.S. No. 1164 of 2024

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager (Law) & Authorized Officer, ...Plaintiff
And
Sri.D.Seshagiri Rao ...Defendant

To
Sri.D.Seshagiri Rao, S/o.D.L.N.Rao, Aged about 60 Years, Occ: Business, R/o.G-1, Godavari Apts, Lawsons Bay Colony, Visadhapatnam, A.P-530013.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs 3,20,970-84ps_to_wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 29-04-2025.

In case of your failure to attend before the Court on **29-04-2025** at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate
Advocates, Counsel for the Plaintiff.
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

మహారాజశ్రీ విశాఖపట్నం ఫ్యామిలీ జడ్జి కమ్ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
F.C.O.P. 2194/2024

బిట్వీన్
గులగాని శ్రీను ...పిటీషనర్
అండ్
గులగాని ఉషా ...రెస్పాండెంటు

నోటీసు

టు
రెస్పాండెంట్:
గులగాని ఉషా, D/o. బమ్మిడి రాము, హిందు, వయస్సు: 23 సం॥లు, నివాసం: డోర్ నెం. 50-73-5, మూడు గుళ్ల జంక్షన్, కనకమ్మ వారి వీధి, సీతమ్మపేట, విశాఖపట్నం-530016.

పైనెంబరు పిటీషన్‌లో పైతెలిపిన పిటీషనర్ గారు మీపై విడాకుల కొరకు పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ నందు కోర్టుద్వారా పంపిన నోటీసులు మీరు అందుకొనని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీచేసి యున్నారు. కావున పైపిటీషన్‌లో మీ హాజరు కొరకు **తేది. 24-04-2025**న వాయిదా అయివున్నది. ఆ దినమున మీరు **ఉ॥గం॥10.30ని॥**లకు స్వయంగాగానీ, వకీలు ద్వారా గాని పైతెలిపిన శ్రీ కోర్టులో హాజరై మీఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేనియెడల పైపిటీషన్‌లో మీకుఎటువంటి ఆక్షేపణలు లేవనిభావించి శ్రీ కోర్టువారు మీ పరోక్షమందు తీర్మాణించెదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(By order of the Hon'ble Court)
DUKKA SAI PREETHAM
Advocate
Visakhapatnam. **Cell: 79810 76906**

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S. 1307/2023

Between:
State Bank of India, **SME Centre,** Visakhapatnam, Rep. by its Manager . . . Plaintiff
And:
M/s. Sun Light & Co., & another ... Defendants

SUMMONS

To,
D-1: M/s. Sun Light & Co., Rep. by its Prop. Jami Mahesh, S/o. Suryanarayana, D.No.9-6-32/1A, Sivaji Park Road, Sivaji Palem, Visakhapatnam-530017.
D-2: Sri Jami Mahesh, S/o. Suryanarayana, Prop. of M/s. Sun Light & Co., R/at D.No.1-26-4, Ushodaya Junction, Visakhapatnam-530017, Also at D.No.26-6-1/4, Prasad Gardens, Poorna Market, Visakhapatnam-530001.

Please take notice that the above named plaintiff has instituted the above suit against both of you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **28-04-2025** for your appearance on that day **10:30 A.M**. you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI, Advocate
Balaji Nagar, Siripuram, Visakhapatnam.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P.No. 91/2024 DISPUTE No.266/2022

Between:
MARGADARSI CHIT FUND (P)LTD., Kurmannapalem Branch Reptd., by its Branch Manager . . . DECREE HOLDER
And:
S.Pola Raju and 6 Other . . . JUDGMENT DEBTORS

To,
JDR-4: Siriki Ramu, S/o Somu Naidu, Hindu, aged 44 years, D. No.7-277/4, Appalanarasayya Colony, Naiduthota, Visakhapatnam. presently residing at D.No.25-10-24/1, Nallavari Street, Reading Room, Kurupam Market, Visakhapatnam-01.

NOTICE UNDER ORDER 21 RULE 54 OF CPC

Please take notice under order 21 rule 54 of CPC that the above E.P was filed by the Deceree Holder for recovery of Rs.25,04,226 /- against you. Whereas you have failed to satisfy a Award passed against you on 7th day of October, 2023 in Dispute No.266/2022 by the Deputy/ District Registrar of Chits at Visakhapatnam. It is ordered that you the said 4th Jdr is hereby prohibited and restrain until the further order of this court from transferring or Changing the property specified in the schedule, gift or otherwise and that a persons and that they are prohibited from receivig the same day purchase, gift or otherwise.

Therefore you are hereby required to appear before above court on **28-04-2025 at 10.00 A.M** to state your objections. If you are not attend the court on the day the petition will be disposed in your obsence.

P.MURALI GOPAL,
Advocate, Visakhapatnam.

శంకుస్థాపన చేస్తున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

ప్రజాశక్తి-పెందుర్తి : అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు అని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. జెర్రిపోతులపాలెం నుంచి మేఘాద్రి వరకు రూ.1.49 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో తాను ఎమ్మెల్యేగా ఉండగా ఈ తారు రోడ్డు మంజూరు చేశానని, మళ్లీ తన హయంలోనే తారు రోడ్డు వేస్తున్నానని గుర్తు చేశారు. ఈ రోడ్డు పూర్తయితే సుమారు 14 గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. గ్రావెల్ తవ్వకాలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని, దీని నియంత్రణకు స్థానికులు సహకారం అవసరమని పేర్కొన్నారు. చెరువు కబ్జా చేసి పట్టాలు సృష్టించినట్లు తన దృష్టికి వచ్చిందని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో 88వ వార్డు కార్పొరేటర్ ముత్యాలనాయుడు, జనసేన నాయకులు గల్లా శ్రీనివాసరావు, టిడిపి మాజీ వైస్ ఎంపిపి మడక పార్వతి, స్థానిక సర్పంచ్ మడక అప్పలరాజు, బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

8న గీతంలో యోగా మహోత్సవం

ప్రజాశక్తి-మధురవాడ : కేంద్ర ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖకు అనుబంధంగా గల మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా ఆధ్వర్యాన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఈ నెల 8వ తేదీన యోగా మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆయుష్ ప్రాజెక్టు నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె.సునీత తెలిపారు. 100 రోజులు, 100 నగరాలు, 100 సంస్థలు పేరిట కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్వహిస్తోందని పేర్కొన్నారు. యోగా ద్వారా సంతోష భాగస్వామ్యం అనే నినాదంతో ఈ ఏడాది దేశ వ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సన్నాహకంగా 74 రోజుల ముందుగా కౌంట్‌డౌన్ డే పేరుతో వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో ఈ మహోత్సవాన్ని గీతంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో 8వ తేదీ ఉదయం 6.30 నుంచి 8 గంటల వరకు యోగాసనాలు, యోగా ప్రదర్శన, ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయని వెల్లడించారు. విశాఖలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంతో పాటు, ఆయుష్ అధికారులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎన్‌సిసి కేడెట్లు, యోగా కేంద్రాల ప్రతినిధులు, నగరంలోని వివిధ విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

సిమెంట్ రోడ్డును తవ్వేశారు

జ్యూట్ కార్మిక వాడ మధ్యలో తవ్వేసి వదిలేసిన సిమెంట్ రోడ్డు

ఇబ్బంది పడుతున్న స్థానికులు..

ప్రజాశక్తి -తగరపువలస

జివిఎంసి ఒకటో వార్డు కొత్తపేట జ్యూట్ కార్మికవాడలో చిట్టివలస జెడ్పీ హైస్కూల్‌కు వెళ్లే దారిలో సిమెంట్ రోడ్డును జివిఎంసి అధికారులు దాదాపు 15 రోజుల క్రితం తవ్వేసి వదిలేశారు. చిన్నగా ఉండే ఈ రోడ్డుపై ఒక వైపు ద్విచక్ర వాహనం వస్తే ఎదురుగా మరో వాహనం వచ్చే అవకాశం లేదు. ఇంత చిన్న రోడ్డుకు మధ్యలో మధ్యలో తవ్వేసి వదిలేయడంతో ద్విచక్ర వాహనాల రాకపోకలు మరింత ఇబ్బందిగా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. తాగు నీటి సరఫరా నిమిత్తం కొత్తగా పైపు లైన్ వేసేందుకే సిమెంట్ రోడ్డును తవ్వినట్లు తెలిసింది. వివరణ కోసం సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించాలని అనేక సార్లు ప్రయత్నించినా లిఫ్ట్ చేయలేదు. జనావాసాలు ఉండే ప్రాంతంలో తవ్విన ఈ రోడ్డును యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

రజకులకు సామాజిక రక్షణ చట్టం

ప్రజాశక్తి-మాధవధార : రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలని ఏపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఈశ్వరరావు డిమాండ్‌చేశారు. సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని పి.వెంకటరమణ అధ్యక్షతన శనివారం కంచరపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం 7వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 20, 21 తేదీల్లో ఎన్‌టిఆర్ జిల్లా కొండపల్లిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రజకులందరూ పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర మహాసభలలో రజకులకు వృత్తి చెరువులపై హక్కు కల్పించాలని, రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలని, 50 సంవత్సరాలు పైబడిన వారికి పింఛన్లు ఇవ్వాలని, ధోబి పోస్టులు భర్తీ చేయాలని, బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, ఆదరణ పథకంలో వృత్తి పరికరాలు, వాషింగ్ మిషన్లు అందజేయాలని తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.వి.రమణ, కె.వరదేశిరావు, ఎన్.ఈశ్వరరావు, ఎన్.గౌరి, జి.గణేష్, కె.శ్రీను, ఎం.తిరుపతిరావు, ఎ.సింహాద్రి పాల్గొన్నారు.

సమావేశమైన రజకులు

కేంద్ర కారాగారం వద్ద చలివేంద్రం

ప్రజాశక్తి - ఆరిలోవ

వేసవిని దృష్టిలో పెట్టుకొని కేంద్రకారాగారంలో ఖైదీలను కలిసేందుకు వచ్చిన సందర్శకుల కోసం కారాగారం సందర్శకుల గది వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. కేంద్రకారాగారం ఉప పర్యవేక్షణాధికారులు ప్రవీణ్‌కుమార్, జవహర్‌బాబు, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొని ఖైదీల కుటుంబ సభ్యులకు మంచినీటిని అందజేశారు.

విజిటర్లకు మంచినీటిని అందిస్తున్న జైలు అధికారులు

కేంద్రకారాగారంలో ఈ-పేపర్ విధానంపై కార్యశాల

కార్యశాలలో పాల్గొన్న జైలు అధికారులు, సిబ్బంది

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ కేంద్రకారాగారంలో ఇక నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలు పేపర్ రహిత విధానంలో నిర్వహించే విధంగా ఈ పేపర్ విధానాన్ని ప్రవేశ పెట్టనున్నారు. దీనిలో భాగంగా నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ (ఎన్ఐసి) బృంధం విశాఖ కేంద్రకారాగారంలో కార్యశాల నిర్వహించింది. ఈ అవగాహన కార్యక్రమానికి కేంద్రకారాగారం ఉపపర్యవేక్షణాధికారులు, జైలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. కేంద్రకారాగారంలో జరిగే ప్రతి ఉత్తర ప్రత్యుత్తరాలను ఈ పేపర్ విధానంలో కంప్యూటర్‌లో ఎలా చేయాలన్న విషయాలను అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కారాగారం ఉప పర్యవేక్షణాధికారులు ప్రవీణ్ కుమార్, జవహర్‌బాబు, సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

126 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధి కూర్మన్నపాలెం బస్ స్టేషన్ సమీపంలో ఢిల్లీకి చెందిన వ్యక్తి నుంచి 126 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు లా అండ్ ఆర్డర్ డిసిపి -2 మేరీ ప్రశాంతి తెలిపారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ముందుగా వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం కూర్మన్నపాలెం బస్ స్టేషన్ సమీపంలో సోదాలు నిర్వహిస్తుండగా ఢిల్లీకి చెందిన భగత్ సింగ్ (37) ఆరు ప్లాస్టిక్ సంచులతో 46 ప్యాకెట్లలో 126 కిలోల గంజాయి తరలిస్తూ పట్టుబడ్డాడని తెలిపారు. ఇతనికి ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్ సింగ్, ఢిల్లీకి చెందిన అమిత్ కుమార్ సింగ్ సహకరించారని వివరించారు. వీరిద్దరూ పరారీలో ఉన్నారని తెలిపారు. వీరు గత సంవత్సర కాలంగా విశాఖపట్నంలోని మర్రిపాలెంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని విశాఖ మీదుగా ఢిల్లీకి పలుమార్లు గంజాయి తరలించారని విచారణలో వెల్లడైందని చెప్పారు. పరారైన వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసినట్లు ఆమె తెలిపారు.

విద్యుదాఘాతంతో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి- నక్కపల్లి: మండలంలోని జానకయ్య పేట గ్రామానికి చెందిన ఈగల తాతబ్బాయి (80) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు ఎస్ఐ సన్నిబాబు తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు... ఈగల తాతబ్బాయి శనివారం తన కొబ్బరి తోటలోకి కాలిబాట నుండి వెళుతున్నాడు. నడుచుకుంటూ వెళుతున్న ఈగల తాతబ్బాయి తెగిపడిన విద్యుత్ వైర్‌ను తాకడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సన్నిబాబు సంఘటన ప్రాంతానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

బైక్ కొనివ్వలేదని ఆత్మహత్య

ప్రజాశక్తి-సీతమ్మధార : బైక్ కొనివ్వలేదని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ద్వారకా పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... రామాటాకీస్ రోడ్డులోని ఒక అపార్ట్‌మెంట్‌లో పట్నాల రాము వాచ్‌మ్యాన్‌గా పనిచేస్తున్నాడు. భార్య ఆదిలక్ష్మి కుమారుడు కార్తీక్‌తో కలిసి అక్కడే నివాసముంటున్నారు. కుమారుడు పట్నాల కార్తీక్ (18) 8వ తరగతి చదివి మానేశాడు. అల్లరి చిల్లరగా తిరుగుతూ, ఖర్చుల కోసం డబ్బులు ఇమ్మని అడిగేవాడు. ఈ క్రమంలో కొద్దిరోజులుగా ద్విచక్ర వాహనం కొనాలని తల్లిదండ్రులను వేధిస్తున్నాడు. బైక్ కొనలేమని చెబుతూ తల్లిదండ్రులు మందలించారు. క్షణికావేశంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో శుక్రవారం కార్తీక్ ఉరివేసుకున్నాడు. తల్లిదండ్రులు ఇంటికి వచ్చేసరికి ఉరివేసుకొని కనిపించిన కుమారుడు కార్తీక్‌ను కిందకు దింపి వెంటనే ఆసుపత్రి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కార్తీక్ తండ్రి రాము ఫిర్యాదు మేరకు ద్వారక సిఐ డివి రమణ, ఎస్ఐ గంగాధర్‌రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పురుగుల మందు తాగి యువకుడు మృతి

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని ఆనందపురం గ్రామానికి చెందిన కెల్ల అచ్చిబాబు (32) శుక్రవారం రాత్రి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కథనం ప్రకారం... ఆనందపురం గ్రామానికి చెందిన కెల్ల సూరమ్మ, అప్పారావుకు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. మూడో సంతానమైన అచ్చిబాబు (32) ఆనందపురం సర్పంచ్ ఇంట్లో ఉంటూ 20 ఏళ్లుగా పనులు చేస్తున్నారు. అచ్చిబాబుకు ఏ సమస్య వచ్చిందో తెలియదు గానీ సర్పంచ్ ఇంటి పక్కన ఉన్న అతిథిగృహం ప్రహరీలో శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రహరీ లోపల ఉండి పోవడంతో తెల్లవారుజాము వరకూ ఎవరూ చూడలేదు. శనివారం ఉదయం అచ్చిబాబు మృతి చెంది ఉండడాన్ని గమనించారు. సమీపంలో ఉన్న సిసి పుటేజీని పరిశీలించగా రాత్రి 9 గంటల సమయంలో గోడదూకి వెళ్లి పురుగుల మందు తాగి పడిపోయినట్లు కనిపించింది. మృతుని తల్లి సూరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం సిఐ చింతా వాసు నాయుడు, హెడ్ కానిస్టేబుల్ గాంధీ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి దర్యాప్తు చేపట్టారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ కాకుండా అడ్డుకోవాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ కాకుండా స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎంపీ ఎం.శ్రీభరత్ అడ్డుకోవాలని పోరాట కమిటీ నాయకులు కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన దీక్షలు శనివారం నాటికి 1514వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్‌ప్లాంట్‌లోని వివిధ విభాగాలకు చెందిన ఎఐటియుసి కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, జె.రామకృష్ణ మాట్లాడుతూ, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని, జీతాలు సక్రమంగా చెల్లించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని, సొంత ఇనుప గనులు కేటాయించాలని, కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ఆపాలని, నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్ ఒత్తిడి తేవాలని కోరారు. విశాఖ ఉక్కును ఆంధ్రుల హక్కుగానే ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.బాబూరావు, కొణతాల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, సిహెచ్.సాయిరామ్, మంత్రి రవికిరణ్, బివి.సత్యనారాయణ, తుమ్మల శ్రీనివాసరావు, కెవి.రమణ, యలమంచిలి వి.సుధాకర్, ఎమ్డీ ఆలీషా తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు

బివిఎన్‌లో స్నాతకోత్సవం

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 70వ వార్డు పరిధి చట్టివానిపాలెంలోని భాస్కర్ విద్యానికేతన్ స్కూల్లో శనివారం స్నాతకోత్సవం, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు నిర్వహించారు. ముందుగా పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసిన యుకెజి చిన్నారులకు అతిథుల ద్వారా పట్టాలు, మెడల్స్ అందించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని, భవిష్యత్తులో కూడా క్రమశిక్షణతో చదువులో రాణించి మంచి అభివృద్ధి సాధించాలని పలువురు ఆకాంక్షించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఉప విద్యాశాఖాధికారి సోమేశ్వరరావు మాట్లాడుతూ, ఉపాధ్యాయులను గౌరవిస్తూ సెల్‌ఫోన్‌కు దూరంగా ఉన్నప్పుడే మంచి ప్రగతిని సాధించగలరని చెప్పారు. క్రమశిక్షణతో కూడిన చదువు ద్వారా మాత్రమే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు మాట్లాడుతూ, విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు ఇలాంటి సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్టు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, పాటలు, పద్యాలు, శ్లోకాలు, కరాటే కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమాదేవి, ఉపాధ్యాయులు రాణి, శిరీష, శైలజ, హేమ పాల్గొన్నారు.

బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

పెంటమాంబ వేడుకల బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - గాజువాక : పెంటమాంబ అమ్మవారి వార్షిక వేడుకల బ్రోచర్‌ను శనివారం గుడి ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు గుండేసి మహేశ్వర్‌రెడ్డి, పులి వెంకటరమణారెడ్డి, గొందేసి అప్పలరెడ్డి, ఎల్లేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీ వరకు వేడుకలు జరపనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. 14వ తేదీన అమ్మవారి అనుపు ఉంటుందని, పేర్కొన్నారు. 14 గ్రామాల ప్రజలు ఈ పండగను జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కెఎన్.రెడ్డి, గంట్యాడ పైడిరాజు, ముల్లి రమణ హాజరయ్యారు.

పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ ఆపాలి

నిరసననుద్దేశించి మాట్లాడుతున్న పద్మనాభరాజు

ప్రజాశక్తి-పెందుర్తి : పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ ఆపాలని, సొంత నిధులతో అభివృద్ధిచేయాలని డిమాండ్ చేస్తూ చినముసిడివాడలోని పోర్టు హాస్పిటల్ వద్ద శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యునైటెడ్ పోర్టు అండ్ డాక్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు వివిఎస్.పద్మనాభరాజు మాట్లాడుతూ, పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ 80 పడకలతో సమర్థవంతంగా పోర్టు అండ్ డాక్ అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు, రిటైర్డ్ అయిన కార్మికులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, పూల్ కళాశీలకు, సిహెచ్‌డి క్యాజువల్ కార్మికులకు, సిఐఎస్ఎఫ్ ఉద్యోగులకు సేవలందిస్తోందని తెలిపారు. అటువంటి పోర్టు హాస్పిటల్‌ను పిపిపి పద్ధతిలో 'మల్టీ డిసిప్లెనరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌'గా 300 పడకలతో ప్రయివేటుకు ఇచ్చేయాలనే నిర్ణయం చేశారని, దీన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. ఇది అమలైతే పోర్టు, డాక్ కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలు సుమారు 40 వేల మందికి ఆరోగ్య భద్రతను ప్రయివేటు చేతుల్లో పెట్టడమే అవుతుందన్నారు. ప్రయివేటు యాజమాన్యం దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి ఉంటుందని తెలిపారు. పోర్టుల్లో పిపిపి/బిఒటి విధానాలు విఫలమయ్యాయని గతంలో కాగ్ చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రయివేటు వారి చేతుల్లోకి వెళితే తిరిగి పోర్టు చేతుల్లోకి వచ్చే అవకాశం లేదన్నారు. ఇదే జరిగితే భవిష్యత్తులో వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. నిరంతరం లాభాలతో నడుస్తున్న విశాఖ పోర్టు సొంత నిధులతోనే ఆసుపత్రిని అత్యంత మల్టీ-సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, స్పెషలిస్ట్ డాక్టర్లను, ల్యాబ్ లను, స్పెషలైజ్డ్ స్టాఫ్‌ను నియమించి, నాణ్యమైన మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ మేరకు ఈ నెల 9వ తేదీన ఎబి వద్ద చేపట్టే మహాధర్నాలో అందరూ పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ, అధ్యక్షులు జె.సత్యనారాయణ, హెచ్ఎంఎస్ నాయకులు మంగయ్యనాయుడు, జగన్నాథస్వామి, జోన్ నాయకులు ప్రభుదేవా, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలి

పెదగంట్యాడలో సమావేశమైన పెన్షనర్లు

ప్రజాశక్తి -గాజువాక : కనీస పెన్షన్ రూ.9000 చెల్లించాలని ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ డిమాండ్‌చేశారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన పెదగంట్యాడ సిడబ్ల్యూసిలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు వచ్చి మూడేళ్లు అవుతున్నా కనీ పెన్షన్ విషయంలో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కనీస పెన్షన్ రూ.9000 ఇవ్వాలని, దానికనుగుణంగా డిఎ చెల్లించాలని, ఫ్యామిలీ మెడికల్ కల్పించాలని, హయ్యర్ పెన్షన్‌కు డబ్బులు కట్టిన వారందరికీ కొత్త పెన్షన్ అమలు చేయాలని కోరారు. కె.దీనబంధు మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ చేసినవారందరికీ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.హుస్సేన్, పి.రామ్మోహన్, బి.గురప్ప, నమ్మి అప్పలనాయుడు, అనుపెద్ది మెస్సేన్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, కాకినాడ పెంటారావు, నమ్మి అప్పారావు, శేషేట్ అప్పారావు, నరిపోడు వెంకట్రావు, డి.గురునాథ్, డి.వెంకట్రావు పాల వెంకయ్య, సన్యాసిరావు పాల్గొన్నారు.

చైర్మన్‌కు అభినందనలు తెలుపుతున్న నాయకులు

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు అభినందనలు

ప్రజాశక్తి -ఆనందపురం : భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన పద్మనాభం జనసేన పార్టీ అధ్యక్షులు కురిమిన రామస్వామినాయుడును భీమిలి జనసేన ఇన్‌ఛార్జి డాక్టర్ సందీప్ పంచకర్ల, శ్రీనుబాబు, ఆనందపురం మండల బూత్ కన్వీనర్ ప్రశాంత్ కుమార్ నాయుడు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు భీమిలి నియోజకవర్గం జనసేన నాయకులు పాల్గొన్నారు.

అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ తదితరులు

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు ఎస్ఎన్ఎన్.నగర్, బాల్వాడీ కేంద్రంలో శనివారం బాల్య వివాహాలు, స్కూల్ పిల్లల డ్రాప్ అవుట్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ, టిడిపి వార్డు అధ్యక్షులు పొత్రకండ ధర్మారావు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల నష్టాలను ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థీ బడికి వెళ్లేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భారత్-అమెరికా సైనిక విన్యాసాలు

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ : టైగర్ ట్రయంఫ్-2025 విన్యాసాల్లో భాగంగా దువ్వాడ ఫైరింగ్ రేంజ్‌లో ఈ నెల 2 నుంచి 4వ తేదీ వరకు భారత్-అమెరికా సైనికులు సంయుక్త విన్యాసాలు నిర్వహించారు. ఈ విన్యాసాల్లో రెండు సైన్యాల మధ్య పెరుగుతున్న సమన్వయాన్ని, పరస్పర కార్యాచరణ, యుద్ధ సమయంలో మానవతా సహాయ సంసిద్ధతను ప్రదర్శించారు. ఈ విన్యాసాల్లో 8గూర్ఖా రైఫిల్స్ ఇన్ఫాంట్రీ బెటాలియన్ (గ్రూప్, 1వ బెటాలియన్, 5వ పదాతిదళ రెజిమెంట్ బృందం, 1వ స్ట్రైకర్ బ్రిగేడ్ పోరాట బృందం, 11వ పదాతిదళ విభాగం (ఆర్కిటిక్ తోడేళ్లు) సిబ్బందితో కూడిన యుఎస్ ఆర్మీ బృందం పాల్గొన్నాయి. ఈ శిక్షణలో 8 గూర్ఖా రైఫిల్స్ ఇన్ ఫాంట్రీ బెటాలియన్ గ్రూప్ కమాండింగ్ ఆఫీసర్, యూఎస్ఎన్‌కు చెందిన రియర్ అడ్మిరల్ గ్రెగ్ న్యూకిర్క్‌తో కలిసి లైవ్ ఫైరింగ్ విన్యాసాలలో పాల్గొన్నారు. ఈ విన్యాసాలలో 100 మీటర్ల నుంచి లైవ్ ఫైరింగ్, 50 మీటర్ల వద్ద క్లోజ్ క్వార్టర్స్ ఫైటింగ్ షూటింగ్, జంగిల్ లేన్ షూటింగ్‌తో పాటు అదనంగా, దళాలు ఇంటిగ్రేటెడ్ ఫీల్డ్ క్రాఫ్ట్ (ఐఎఫ్సి), నావిగేషన్, వ్యూహాత్మక కదలికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్రన్ నేవల్ కమాండ్, ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 8 గూర్ఖా రైఫిల్స్ ఇన్ ఫాంట్రీ బెటాలియన్ గ్రూప్ కమాండింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ, దువ్వాడ ఫైరింగ్ రేంజ్‌లో జరిగిన సంయుక్త శిక్షణ భారత్-అమెరికా సైనిక సంబంధాలను మరింత బలోపేతం చేసిందన్నారు. సైనికుల మధ్య పరస్పర గౌరవం, విశ్వాసం, స్నేహాన్ని పెంపొందించిందని పేర్కొన్నారు. టైగర్ ట్రయంఫ్ 2025 భారత-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, హిందూ మహాసముద్ర ప్రాంతంలో ప్రాంతీయ భద్రతా సవాళ్లు ఎదుర్కొనేందుకు ఉమ్మడి సామర్థ్యాన్ని పెంచుతుందని తెలిపారు.

దువ్వాడ ఫైరింగ్ రేంజ్‌లో ఫైర్ విన్యాసాల్లో పాల్గొన్న ఇండియా, అమెరికా భద్రతా సిబ్బంది

గ్రామీణంలో వర్షం

కె.కోటపాడు మండలంలో కురుస్తున్న వర్షం

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు వర్షంతో వాతావరణం చల్లబడి ఉపశమనం పొందారు. ఈ వర్షం వ్యవసాయదారులకు ముఖ్యంగా చెరకు, కాయగూరలు రైతులకు మేలు చేస్తుందని రైతులు అంటున్నారు. ఈదురు గాలులకు పలు చోట్ల చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. అరగంట పాటు కురిసిన వర్షానికి రోడ్లు, కాలువలు వర్షపు నీటితో పొంగి ప్రవహించాయి.

కోటవురట్ల : మండలంలో శనివారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ ప్రభావంతో ఇబ్బందులు పడిన ప్రజలు ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని ఈదురుగాలులతో కూడిన వర్షం కురియడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. వర్షానికి రోడ్లపై నీరు నిలిచిపోయింది. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై నీరు నిలిచి పోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు.

కోటవుటర్ల మెయిన్ రోడ్డుపై చేరిన వర్షపు నీరు

కశింకోట : కశింకోట మండలంలో శనివారం ఉదయం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండగా, సాయంత్రం 4 గంటలకు చిరు జల్లులు కురవడంతో ప్రజలు ఉపశమనం పొందారు. నెల రోజులుగా ఎండ తీవ్రతో వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది పరిసర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. నెల రోజులుగా ఎండ తీవ్రతకు ప్రజలు అల్లాడిపోతున్న సమయంలో ఒక్కసారిగా వర్షం పడి ప్రజలకు ఉపశమనం కలిగించింది. ఈ వర్షంతో చిన్న కారు రైతులకు లాభదాయకమని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

యలమంచిలి : యలమంచిలిలో శనివారం సాయంత్రం ఈ ఏడాది తొలి చినుకుల పకరింపు జరిగింది. ఉక్కపోత, వేడి వాతావరణంలో సాయంత్రం 4 గంటల ప్రాంతంతో ఉరుములతో కూడిన చినుకులు కురవడంతో ఒక్క సారిగా వాతావరణంలో మార్పు చేటుచేసుకొంది. గాలులు పెద్దగా లేకపోవడంతో మామిడి, జీడి మామిడి రైతులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. చినుకులు పడ్డంతో విద్యుత్ సరఫారా మాత్రం నిలిపి వేశారు.

నువ్వు చేనుకు నష్టం

అచ్చుతాపురం : అకాల వర్షంతో నువ్వు చేనుకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో పలు గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం మేఘావృతమై వర్షం పడింది. దీంతో కోత దశకు వచ్చిన నువ్వు పంట, పూత దశలో ఉన్న నువ్వు పంట, కోసి కుప్ప పెట్టిన నువ్వు చేను దెబ్బ తింటుందని రైతులు తెలిపారు. మండలంలో 500 ఎకరాల విస్తీర్ణంలో నువ్వు పంటను రైతులు నాటారు.

అరటి తోట నేలమట్టం

నక్కపల్లి : మండలంలోని చీడిక కొత్తూరులో అరటి తోట నేలమట్టమయింది. శనివారం సాయంత్రం ఒక్కసారిగా కొద్దిపాటి చినుకులతో విపరీతంగా గాలి వీయడంతో అరటి చెట్లు విరిగిపోయి అరటి గెలలతో నేల కొరిగాయి. దీంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.

21 విద్యుత్ స్తంభాలు నేలమట్టం

దేవరాపల్లి : దేవరాపల్లి మండలంలో శుక్రవారం సాయంత్రం ఈదురుగాలలు బీభత్సం సృష్టించాయి. దీంతో మండలంలోని పది గ్రామాల్లో 21 విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సుమారు రూ.3 లక్షల మేర నష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. యుద్ధ ప్రాతిపాదికన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడానికి ఏఈఈ కర్రి శంకరరావు ఆధ్వర్యంలో శనివారం పనులు చేపట్టారు. కొత్తపెంట కోనేరు వద్ద విద్యుత్ తీగలపై తాటిచెట్టు పడడంతో ఐదు స్తంభాలు నేలమట్టం కాగా, వేచలంలో 4 స్తంభాలు, ఎన్.గజపతినగరంలో 2, కలిగొట్లలో 2, బంగారమ్మపాలెంలో 2, బి.కింతాడ కొత్తూరులో 4 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.

దేవరాపల్లి మండలంలో నేలికూలిన విద్యుత్ స్తంభాలు

ప్రశంసాపత్రం, షీల్డ్ అందుకుంటున్న లాస్య ప్రియ

యూత్ పార్లమెంట్ పోటీల్లో లాస్యప్రియ ప్రతిభ

ప్రజాశక్తి-అనకాపల్లి

ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో ఏప్రిల్ 2, 3 తేదీల్లో జరిగిన నేషనల్ యూత్ పార్లమెంట్ పోటీలు అనకాపల్లికి చెందిన వంకల లాస్యప్రియ ప్రతిభ చూపించింది. జాతీయ స్థాయిలో మన రాష్ట్రానికి క్వశ్చన్ అవర్లో ఉత్తమ సమాధానం విభాగంలో లాస్య ప్రియ ప్రథమ స్థానంలో నిలిచి ఆంధ్రా రాష్ట్ర గౌరవాన్ని ఇనుమడింప చేసింది. విశాఖపట్నం జోనల్ డిస్ట్రిక్ట్‌లో యూత్ పార్లమెంట్ పోటీలు గీతం యూనివర్సిటీలో నిర్వహించగా 65 మందిలో లాస్య ప్రియ అనకాపల్లి జిల్లా నుంచి పాల్గొని ప్రథమ స్థానం సాధించి స్టేట్ యూత్ పార్లమెంట్‌కు సెలెక్ట్ అయ్యింది. విశాఖ జోనల్ డిస్ట్రిక్ట్ నుంచి మొత్తం 10 మంది స్టేట్ యూత్ పార్లమెంట్‌కు సెలెక్ట్ కాగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో ఆంధ్రా రాష్ట్రం నుంచి మొత్తం 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విశాఖ జోనల్ డిస్ట్రిక్ట్ నుంచి నేషనల్ యూత్ పార్లమెంట్‌కు ముగ్గురు విద్యార్థులు ఎంపిక అయ్యారు. అందులో వంకల లాస్య ప్రియ ద్వితీయ స్థానంలో నిలిచింది. లాస్య కూచిపూడి నత్యంలో ప్రావీణ్యం పొంది, ఎన్నో ప్రదర్శనలు జాతీయ స్థాయిలో ఇచ్చింది. చిత్ర కళలో జాతీయ స్థాయిలో వరుసగా మూడు సార్లు ప్రథమ స్థానంలో నిలిచింది. వక్తృత్వం, వ్యాస రచనలో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నో బహుమతులు గెలుచుకుంది.

సీతయ్యపేటలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలో గల సీతయ్యపేట పంచాయతీలో శనివారం పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సర్పంచ్ వజ్రపు ఇందిరా శ్రీనివాస్ పర్యవేక్షణలో పారిశుధ్య పనులు చేపట్టారు. జెసిబితో కాలువలు పూడిక తొలగించి శుభ్రం చేశారు. రోడ్డు పక్క చెత్తాచెదారాలను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని, తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల వద్ద నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-వడ్డాది : చోడవరం మండలం ముదుర్తి మామిడిపాలెం బ్రిడ్జి దగ్గర శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్కూటీపై వెళ్తున్న వ్యక్తిని లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో అటుగా వెళుతున్న రాష్ట్ర హౌసింగ్ బోర్డు ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబు తన కారులో ఆసుపత్రికి తరలించారు. దీనిపై పలువురు అభినందనలు తెలిపారు.

డైట్‌లో వీడ్కోలు వేడుకలు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సిఎస్ఈ) విభాగం ఆధ్వర్యంలో బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఎంయస్ఎంఈ (మైక్రో ,స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజ్), ఎన్ఆర్‌డిసి (నేషనల్ రీసెర్చ్ డెవలప్మెంట్ కార్పొరేషన్)ల ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు, సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ కె.సుజాత, వైస్ ప్రిన్సిపాల్ జె. గణేష్ ప్రసాద్, డీన్ అడ్మిన్ డాక్టర్ కె. ఈశ్వర్‌రావు, అకడమిక్ కోఆర్డినేటర్ ఏ.కృష్ణ నాగ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డైట్ చైర్మన్ దాడి రత్నాకర్

డ్రోన్ సహాయంతో ఓపెన్ డ్రింకింగ్ గుర్తింపు

- ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని భరణికం గ్రామ పరిసరాలలో పోలీసులు శుక్రవారం డ్రోన్ సాయంతో ఓపెన్ డ్రింకింగ్‌ను గుర్తించి ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పరవాడ ఎస్ఐ బి.కృష్ణారావు మాట్లాడుతూ సిఐ సూచనల మేరకు భరణికం గ్రామ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరా సహాయంతో ఓపెన్ డ్రింకింగ్ కార్యకలాపాలు గుర్తించినట్లు చెప్పారు. దీంతో ఆ ప్రాంతానికి వెళ్లి ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారిపై సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

మునగపాక : చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై పి.ప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు మండలంలోని రాజుపేట, సిరసపల్లి, తోటాడ, నాగవరం గ్రామాలతో పాటుగా చుట్టుపక్కల పలు ప్రాంతాలలో డ్రోన్ కెమెరాతో నిఘ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పేకాట, కోడి పందాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, బల్లాటలు నిర్వహించడం, గంజాయి తాగడం మొదలగు చట్ట విరుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకునే విధంగా ఈ డ్రోన్ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

డ్రోన్‌తో గుర్తించిన ఓపెన్ డ్రింకింగ్ స్థలానికి చేరుకున్న పోలీసులు

గ్రూపు రాజకీయాలను సహించేది లేదు

టిడిపి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తాతయ్యబాబు

ప్రజాశక్తి-వడ్డాది

పార్టీలో గ్రూపు రాజకీయాలకు పాల్పడితే సహించేది లేదని టిడిపి జిల్లా అధ్యక్షుడు, స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు హెచ్చరించారు. బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల బుచ్చయ్యపేట టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో ఫ్లెక్సీ రగడపై ఆయన స్పందించారు. టీడీపీ ఫ్లెక్సీలలో జిల్లా అధ్యక్షుడుగా తన పేరు, ఫోటో లేకపోవడాన్ని ఆయన ఖండించారు. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలలో కచ్చితంగా ప్రోటోకాల్ పాటించాలని స్పష్టం చేశారు. బుచ్చయ్యపేట ఫ్లెక్సీ వివాదాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామని, ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే రాజుతో కూడా మాట్లాడినట్లు చెప్పారు. పార్టీకి నష్టం కలిగించే విధంగా గ్రూపు రాజకీయాలు, వర్గ విభేదాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకూ తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ నెలాఖరు కల్లా టీడీపీ గ్రామ, మండల, జిల్లా కమిటీలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి పార్టీలోనూ, నామినేటెడ్ పదవులలోనూ తగిన గౌరవం కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి టౌన్ అధ్యక్షుడు దొండా నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగిరిశెట్టి శ్రీరామ్మూర్తి, సీనియర్ నేత సయ్యపురెడ్డి మాధవరావు, హైస్కూల్ ఎస్ఎంసి చైర్మన్ కోవెల వెంకటరమణ, మండల కార్యదర్శి ద్వారపురెడ్డి శంకరరావు, మాజీ వార్డు సభ్యుడు కె.గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి యువజన విభాగం మండల అధ్యక్షునిగా శ్రీను

ప్రజాశక్తి-అచ్యుతాపురం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అచ్చుతాపురం మండలం అధ్యక్షులుగా నాలుగో సారి కారుకుండి శ్రీను (గంగూలీ)ని పార్టీ అధిష్టానం నియమించింది. తనను మండల యూత్ అధ్యక్షులుగా నియమించిన మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి, ఎలమంచిలి మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజుకు జిల్లా పార్టీ అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనును మండల యూత్ అధ్యక్షులుగా నియమించినందుకు మండలంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు అభినందనలు తెలిపారు.

గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న చిన్నారులు

ఉషోదయలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-చోడవరం

స్థానిక ఉషోదయ హైస్కూల్లో శనివారం యూకేజీ చదువుచున్న సుమారు 40 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేట్ నిర్వహించారు. పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ జె రమణాజీ మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్, డీన్ వెంకటరావు పాల్గొన్నారు.

గ్రోయిన్ల మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్

నియోజకవర్గ పరిధిలో శారదానదిని అనుకోని ఉన్న అన్ని గ్రోయిన్‌లకు మరమ్మతులు చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరాలశెట్టి సత్యనారాయణ, అనకాపల్లి ఏరియా కార్యదర్శి కోరుబిల్లి శంకర్రావు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో గ్రోయిన్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, నాటి ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వమైనా శారద గ్రోయిన్లకు మరమ్మతులు చేసి ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించాలని కోరారు. లేకుంటే రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మత్తుర్తి సూరిబాబు, కోన లక్ష్మణ పాల్గొన్నారు

ఆవఖండంలో నిర్మాణాలతో తీవ్ర నష్టం

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్

అనకాపల్లి ఆవఖండంలో టౌన్ షిప్ నిర్మాణాలతో తీవ్ర నష్టం జరగనుందని, అనకాపల్లి ఊరే మునిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆవఖండ పరిరక్షణ వేదిక సభ్యులు వాపోయారు. శనివారం సిపిఐ ఆఫీసులో నిర్వహించిన సమావేశంలో పరిరక్షణ వేదిక నాయకులు కనిశెట్టి సురేష్ బాబు, సూదికొండ మాణిక్యం, కొణతాల హరినాథ్ బాబు, కోరుబిల్లి శంకర్రావు మాట్లాడుతూ ఆవఖండంలో టౌన్షిప్పుల నిర్మాణానికి బైపాస్ రోడ్డును మించి ఎత్తుగా జరుగుతున్న ఫిల్లింగ్ పనులను తక్షణమే నిలిపి వేయాలన్నారు. ఆవఖండంలో ఇచ్చిన అనుమతుల వెనక కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, దానిపై సమగ్ర ధర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ నిర్మాణాలు పూర్తయితే ఆవఖండ ఎగువన ఉన్న శంకరం, రేబాక, తుమ్మపాల వంటి గ్రామ పొలాలు ముంపునకు గురై పంటలు నష్టపోయే పరిస్థితులు వస్తాయని, దీనిపై జిల్లా కలెక్టరు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

పశు బీమాతో పాడి రైతుకు ఆర్థిక వెసులుబాటు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

పశు బీమాతో పాడి రైతుకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కె శేషు అన్నారు. మండలంలోని దుప్పుతూరు గ్రామంలో శనివారం హెరిటేజ్ డెయిరీ పాల సేకరణ కేంద్రం ఆవరణలో పాడి రైతులతో ఆయన సమావేశం నిర్వహించారు. జీవీఎల శెట్టి కాసుబాబుకు చెందిన ఆవు మృతి చెందగా, పశు బీమా కింద రూ.35 వేలు పరిహారంగా వచ్చిన నగదును బాధిత రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షుడు దూళి నానాజీ, శెట్టి శంకర్రావు, దేశంశెట్టి తాతయ్యలు, రాంబాబు, సూరిబాబు, తేజ, కాసుబాబు, పాల్గొన్నారు.

పశుబీమా చెక్కు అందిస్తున్న హెరిటేజ్ మేనేజర్ శేషు

టిడిఆర్ బాండ్లు ప్రతిపాదన విరమించుకోవాలి

ఆర్‌డిఒ ఎదుట నిర్వాసితుల నిరసన

నిరసన తెలుపుతున్న నిర్వాసితులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అచ్యుతాపురం -అనకాపల్లి రహదారి విస్తరణలో భూములు గృహాలు వంటివి నష్టపోయిన వారికి టిడిఆర్ బాండ్లు ఇస్తామన్న ప్రభుత్వ ప్రతిపాదన విరమించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, రహదారి నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్.రాము, మునగపాక మండల అధ్యక్షులు ఎస్.బ్రహ్మాజీ డిమాండ్ చేశారు. చౌడపల్లి గ్రామ సచివాలయంలో రహదారి విస్తరణ నిర్వాసితులతో పిడిఆర్ టిడిఆర్ బాండ్లపై శుక్రవారం విఎమ్ఆర్డిఎ అధికారులతో కలిసి అనకాపల్లి ఆర్డీవో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, నిర్వాసితులు అక్కడ నిరసన తెలిపి, సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రాము, బ్రహ్మాజీ మాట్లాడుతూ నష్టపరిహారం చెక్కు రూపంలో చెల్లించాలని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం పునరావాసం కల్పించాలని కోరారు. రోడ్డు నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేసే విధంగా బాండ్ల పేరుతో మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు నిర్వాసితులు పాల్గొన్నారు.

టిడిఆర్ బాండ్లకు అంగీకరించేది లేదు

మునగపాక : రోడ్డు విస్తరణ నిర్వాసితులకు టిడిఆర్ బాండ్లు ఇస్తే అంగీకరించేది లేదని అనకాపల్లి- అచ్యుతాపురం రోడ్డు విస్తరణ నిర్వాసితులు తీర్మానం చేశారు. స్థానిక పిఎసిఎస్ ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వాసితుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాసితుల సంఘం నాయకులు మాట్లాడుతూ విస్తరణలో భూములు, ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులతో అధికారులు జరిపే సమావేశాలకు ప్రతి గ్రామం నుండి నిర్వాసితులు హాజరు కావాలన్నారు. టిడిఆర్ బాండ్లపై జరుగు నష్టాలను అధికారులకు వినిపించడంతో పాటుగా ఎట్టి పరిస్థితుల్లోనూ టిడిఆర్ బాండ్లకు అంగీకరించేది లేదని స్పష్టం చేయాలని సూచించారు. నష్టపరిహారాన్ని నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేయాలని అధికారులపై ఒత్తిడి చేయాలన్నారు. కార్యక్రమంలో నిర్వాసితుల సంఘ నాయకులు బొడ్డేడ ప్రసాద్, ఆడారి గణపతి అచ్చం నాయుడు, బొడ్డేడ రామచంద్రరావు, ఏవి సత్యనారాయణ, మద్దాల కృష్ణ, సూరిశెట్టి అప్పారావు, పెంటకోట జగన్నాథం నాయుడు, బొడ్డేడ సోమ సుందర్రావు, ఆడారి శ్రీనివాసనాయుడు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బొడ్డేడ ప్రసాద్

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-సబ్బవరం

సబ్బవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సబ్బవరం, పరవాడ మండలాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, ఆయా, మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టులకు ఈ నెల 7 నుండి 17వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సిడిపిఓ వి.లలిత కుమారి శనివారం ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. సబ్బవరం మండలంలో అయ్యన్నపాలెం అంగన్వాడీ కేంద్రంలో ఆయా (బిసి-డి), ఆసకపల్లి-1లో ఆయా (బిసి-సి), ఆరిపాక పంచాయతీ పెదయాతపాలెంలో ఆయా(ఓసి), పరవాడ మండలంలోని వాడచీపురుపల్లి పంచాయతీ పోలిరెడ్డిపాలెంలో అంగన్వాడీ కార్యకర్త (ఎస్సీ), ముత్యాలమ్మపాలెం పంచాయితీ దెబ్బపాలెంలో ఆయా (ఓసి), లంకెలపాలెం-1లో ఆయా (ఎస్టీ), పొన్నూరు అగ్రహారంలో ఆయా (ఎస్సీ), దేశపాత్రునిపాలెం-1, 2లో ఆయా (ఎస్సీ), ముత్యాలంపాలెం-2లో ఆయా (ఓసి), తాడి కొత్తకాలనీలో మినీ అంగన్వాడీ కార్యకర్త (ఎస్సీ) పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. వివరాలకు సబ్బవరం ఐసిడిఎస్ కార్యాలయం పని వేళల్లోను, లేదా 91 6300473976 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

వడ్డాది : ఐసిడిఎస్ రావికమతం ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులను చేసుకోవాలని సిడిపిఓ పుష్ప దేవి తెలిపారు. ప్రాజెక్ట్ పరిధిలో గొరిపట్నం-3లో అంగన్వాడీ కార్యకర్త (ఎస్సీ), గాంధీ గ్రామం-3లో ఆయా (ఎస్సీ), కరకలో ఆయా (ఓసి), గొరిపట్నం-2లో ఆయా (ఎస్సీ), చిన భీమవరంలో ఆయా (ఓసి) ఖాళీ ఉన్నట్లు పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం రావికమతం ఐసిడిఎస్ ఆఫీసులో సంప్రదించాలని కోరారు.

యలమంచిలి : యలమంచిలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సిడిపిఓ కె.ఇందిరాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యలమంచిలి మున్సిపాలిటీలో ఇద్దరు ఆయాలు, యలమంచిలి రూరల్ ప్రాంతంలో ఇద్దరు ఆయాలు, అచ్యుతాపురంలో ఒక కార్యకర్త, రాంబిల్లి మండలంలో ఇద్దరు ఆయాలు, మునగపాక మండలంలో నలుగురు ఆయాల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు చెప్పారు.

కశింకోట : అనకాపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రాజెక్టు అధికారి ప్రభావతి తెలిపారు. అనకాపల్లి రూరల్ మెట్టపాలెంలో కార్యకర్త (ఎస్‌సి), కెటివి.పాలెంలో ఆయా (ఓసి), కోడూరు, బౌలువాడ-1లో ఆయా (ఎస్‌సి), సీతానగరం ఆయా (బిసిడి), కశింకోట రౌతు వీధి ఆయా (బిసిడి), అనకాపల్లి జివిఎంసి 80 వార్డు మాదిగ దిబ్బవీధి ఆయా (ఇడబ్ల ఎస్), 82 వార్డు పూడమడక రోడ్డు-2లో ఆయా (ఎస్‌టి), బర్మా కాలనీలో ఆయా (ఓసి) పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివాహిత స్త్రీ, 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి 2024 జులై 1 నాటికి 21 నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు వారు అర్హులని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

కొనసాగుతున్న క్వారీ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని బవులవాడ దర్జీనగర్‌లో క్వారీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. నిరసన శిబిరాన్ని శనివారం జనసాహితి జిల్లా అధ్యక్షులు ఐటిఆర్‌వి శివాజీరావు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు శ్రమ చేయనిదే అభివృద్ధి లేదన్నారు. యజమానులు కార్మికుల దోపిడీ చేసి కోట్లు గడిస్తున్నారని తెలిపారు. ప్రాణాలకు తెగించి కష్టపడి క్వారీల్లో పని చేస్తున్న వారికి కనీస కూలి కూడా ఇవ్వడం లేదన్నారు. ఐదు రోజుల నుంచి సమ్మె చేస్తున్నా అటు అధికారులు గానీ ఇటు యాజమాన్యాలు గాని పట్టించుకోవడం లేదంటే వారికి కార్మికులంటే ఎంత చిన్నచూపో అర్థమవుతుందన్నారు. రోజురోజుకి నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ అన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, కార్మికులకు వేతనాలు పెంచకపోతే ఎలా బతకాలని ప్రశ్నించారు. కార్మికులు సంఘటితంగా పోరాడితే కచ్చితంగా కూలి రేట్లు వేతనాలు సాధించుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో క్వారీ కార్మిక సంఘం నాయకులు శానాపతి అప్పలనాయుడు, చింతల రమేష్, ఏ. అప్పలనాయుడు, లింగ, సిహెచ్ చిన్నారావు, చవితిన నూకరాజు, గొర్రపల్లి తాతబాబు, కార్మికులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి వేడుకలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని అన్ని గ్రామాల్లోనూ శ్రీరామనవమి వేడుకలకు ఏర్పాట్లు చేశారు. కె.కోటపాడు, చౌడువాడ, సింగన్న దొరపాలెం, గవరపాలెం, కొరువాడ, కింతాడ, సూదివలస తదితర గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అన్న సమారాధనకు ఏర్పాట్లు చేశారు.

కలెక్టర్ తీరుపై వికలాంగుల నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా కలెక్టర్ తీరుపై విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరు యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నెహ్రూ చౌక్ జంక్షన్లో కోడిగంటి గోవిందరావు విగ్రహం వద్ద నిరసన తెలిపారు. నల్ల కండువాలు, ఫ్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వీరు యాదవ్ మాట్లాడుతూ వికలాంగుల హక్కుల చట్టం 2016ను అమలు చేయడంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను, ప్రజల ప్రాణాలు హరించే వేదికగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. నిస్సహాయులైన వికలాంగులు తమ సమస్యలు పరిష్కారం కొరకు ఎంతో వ్యయ, ప్రయాసలకు ఓర్చి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు ఇవ్వడానికి జిల్లా కలెక్టరేట్ వెళ్తే వికలాంగుల కోసం ఎటువంటి ఏర్పాట్లు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పబ్లిక్ గ్రీవెన్స్ కిందనే ఏర్పాటు చేస్తామని గత కలెక్టర్ చెప్పిన మాటలు, ఆ కలెక్టర్‌తోనే వెళ్లిపోయాయని, కనీసం లిఫ్ట్, వీల్‌చైర్స్ ఏర్పాటు చేయడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాసరావు, ముక్కా గణేష్, కరణం శివ, గెంజి కనకరాజు, ఎం వి ఎన్ సత్యనారాయణ, బొట్ట సంతోష్, కాండ్రేగుల నూక అప్పారావు, చెట్టుపల్లి శ్రీనివాసరావు, దూళి శివ, పచ్చిపాల నర్సింగరావు, మొల్లి తాతారావు, ఎండపల్లి శ్రీనివాసరావు, ఈశ్వరరావు, త్రినాథ్, బండా సింగ్, తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-చోడవరం : స్థానిక ఇందిరా కాలనీలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.మల్లునాయుడు, గూనూరు పెదబాబు, సర్పంచ్ బండి నూకాలమ్మ, చోడవరం టౌన్ ప్రెసిడెంట్ దేవరపల్లి వెంకట అప్పారావు, విశ్రాంత ఉపాధ్యాయులు నడిపూరి దేవుడు మాస్టారు, రెల్లి హక్కులపోరాట సమితి నాయకులు ఎర్రంశెట్టి వరప్రసాద్, సకరు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

నివాళి అర్పిస్తున్న అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-యంత్రాంగం

దళిత, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూజగ్జీవన్‌రామ్ అని పలువురు కొనియాడారు. బాబూ జగ్జీవన్‌రామ్ జయంత్రిని పలుచోట్ల శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నక్కపల్లి:మండలంలోని నక్కపల్లి,ఉపమాక, వేంపాడు తదితర గ్రామాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉద్దండపురం లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

నక్కపల్లి:మండలంలోని డొంకాడ గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు, నూకరాజు, నాని,పండు, గణపతి, ప్రసాద్ యువకులు పాల్గొన్నారు.

కోటవురట్ల: మండలంలోని పలు గ్రామాల్లో జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, కైలాస పట్నం గ్రామంలో మాజీ జడ్పిటిసి సభ్యురాలు వెంకటలక్ష్మి, కోటవురట్లలో విజ్ఞాన్ సమతా ప్రాంగణం వద్ద స్థానిక, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, మండల టిడిపి నాయకులు జానకి శ్రీను, స్థానిక సర్పంచ్ అనిల్ కుమార్, జానకి హరిబాబు హాజరయ్యారు. సభా ప్రాంగణం వద్ద అన్నదానం నిర్వహించారు. సమతా ఐక్యత ర్యాలీ నిర్వహించారు.

కొత్తకోట:రావికమతం మండలం జెడ్.కొత్తపట్నం, కొత్తకోట అరుంధతికాలనీలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చోడవరం జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ పివి ఎస్ ఎన్ రాజు, చోడవరం నియోజకవర్గం టిడిపి మహిళా అధ్యక్షులు కోట నీలవేణి, కొత్తకోట గ్రామ ఉప సర్పంచ్ పందల దేవ, టిడిపి నాయకులు కోట గోవిందరావు, యూత్ నాయకులు కోట దొరబాబు, వైసిపి నాయకులు తురాల శ్రీను పాల్గొన్నారు..

అనకాపల్లిదేస్:యస్.రాయవరం మండలం వమ్మవరం గ్రామంలో బాబూ జగ్జీవన్ విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యేసు, నూకరాజు, యువకులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:నర్సీపట్నంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. పెదబొడ్డేపల్లి పెద్ద చెరువు వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న, టౌన్ పార్టీ అధ్యక్షులు నంగిన రమణ, నాయకులు సిద్దా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి:మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని చక్కగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పరవాడ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ఎపియుఎఫ్ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఏపీ గవర కార్పొరేషన్ ఛైర్మన్ మల్ల సురేంద్ర, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగభూషణం, జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి, డిఆర్ఒ వై.సత్యనారాయణరావు, ఆర్డిఓ షేక్ ఆయిషా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాజేశ్వరి, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ కార్యాలయంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పి ఈ.శ్రీనివాసులు ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో ఎస్‌బి ఇన్స్పెక్టర్ టి.లక్ష్మి, పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.గవరపాలెం అరుంధతి నగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి భీమరశెట్టి రాంకీ పూలమాలలు వేసి నివాళి లర్పించారు.

అనకాపల్లి రూరల్ : జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా అనకాపల్లిలో ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్ పూలమాలవేసి నివాళి లర్పించారు. నాయకులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కాండ్రేగుల సత్యనారాయణ, కుప్పిలి జగన్, బోడి వెంకటరావు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట గుఱ్ఱం జాషువా కాలనీలో కూటమి నాయకులు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేశారు. వేగి గోపికృష్ణ, సిద్దిరెడ్డి శ్రీను, బుద్ధిరెడ్డి మోహన్ పాల్గొన్నారు.

దేవరాపల్లి : ఎం.అలమండలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు కాటిపాము చెల్లయ్య నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత నాయకులు మొర్ర శ్రీనివాసరావు, దేముడుబాబు, రావాడ రాము, ముసలయ్య పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి ఎస్సీకోలనీలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షులు మిడతాడ మహాలక్ష్మినాయుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు నీటిపల్లి గంగరాజు, గోటివాడ సామ్రాట్ కుమార్, దువ్వు దుర్గాలు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రొంగలి దేముడుబాబు, సూర్యనారాయణ, సబ్బవరపు మోహన్‌కృష్ణనాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది జంక్షన్ అరుంధతి కాలనీలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి టిడిపి టౌన్ అధ్యక్షులు దొండా నరేష్ పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మంచాల గోవిందరావు, తలారి శంకర్, శిరిగిరిశెట్టి రాజా, ఇంటి జగన్నాథం, సురాతి పేరమ్మ పాల్గొన్నారు.

మునగపాక : మునగపాక దళిత కాలనీలో అంబేద్కర్యజమె పునాది అసోసియేషన్ అధ్యక్షులు రాజాన బుజ్జి, సర్పంచ్ దిమ్మల అప్పారావు తదితరులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ తన క్యాంపు కార్యాలయంలో శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కోనపల్లి రామ్మోహన్‌రావు, మొర్ర కొండలరావు, పిల్లి అప్పారావు, బేలా లక్ష్మణరావు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యాన

పరవాడ : పరవాడ ఎస్సీ కాలనీలో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో జె.సూరిబాబు, జె.నూకరాజు, ములకలపల్లి శ్రీను, ములకలపల్లి పార్వతి, ములకలపల్లి రామలక్ష్మి, ములకలపల్లి దీపు, దుర్గా, అనిత దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

దళిత, బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధి రిక్షా కాలనీలో మాదిగ జన సంక్షేమ సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యాన జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి లర్పించారు. ఈ కార్యక్రమంలో పి.చిన్నారావు, డి.అప్పలరాజు, మామిడి శేఖర్, జి.లలిత, సురేష్ పాల్గొన్నారు.

గాజువాక : భెల్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన జగ్జీవన్‌రామ్ పార్కులో జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.సుబ్రమణ్యం, కొల్లి దేముడు, జిటిపి.ప్రకాష్ పాల్గొన్నారు.

సీతమ్మధార : ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సంస్థ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ బి.రామచంద్ర ప్రసాద్, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు జె.శ్రీనివాసరావు, డి.సుమన్‌కల్యాణి, బి.అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

జనసేన పార్టీ నగర కార్యాలయంలో ఏర్పాటుచేసిన

విశాఖలో నివాళి అర్పిస్తున్న కెవిపిఎస్ నేతలు

కార్యక్రమంలో శివప్రసాద్‌రెడ్డి, గుండు సురేష్‌బాబు, అమరాపు దుర్గ పాల్గొన్నారు.

ములగాడ : స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యాన జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఇపిఎస్.భాగ్యలక్ష్మి, వై.అనసూయాదేవి, అంజలీదేవి పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి సిపిఐ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల సత్యాంజనేయ, గుడాల రాంబాబు, నూనెలు సూరిబాబు పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని వేములవలసలో దళిత నాయకులు కె.ముకుందరావు, సీతారాం ఆధ్వర్యాన జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప్పాడ సీతారాం, ముకుందరావు, కొరాడ నవీన్ జ్ఞానేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభం బిజెపి కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి లర్పించారు. కార్యక్రమంలో రూపాకుల రవికుమార్, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, ఉప్పాడ అప్పారావు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్: బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆర్ కె బీచ్ లోని ఆయన విగ్రహానికి అధికారులు, వివిధ సంఘాల నాయకులు తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు చేసి ఘనంగా నివాళి లర్పించారు. ఈ కార్యక్రమంలోసోషల్ వెల్ఫేర్ డెప్యూటీ డైరెక్టర్ రామారావు,జిల్లా పరిషత్ సిఈఓ నారాయణమూర్తి, ఎస్సి కార్పొరేషన్ ఈడి సత్యపద్మ, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత, బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షులు బి. కళ్యాణ్ రావు, విదసం ప్రెసిడెంట్ డాక్టర్ బి.వెంకటరావు, ఎయు రిటైర్డ్ ప్రొఫెసర్ సుబ్బారాయుడు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కు కృషి చేయాలి

భారత మాజీ ఉప ప్రధాని, భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రి బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో, భారత రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వై.రాజు పిలుపు ఇచ్చారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ప్రజానాట్యమండలి,కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూర్ణా మార్కెట్ సమీపంలోని రంగిరీజ వీధిలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వై.రాజు మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ మనువాదాన్ని ముందుకు తీసుకొచ్చి, భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయబోతుందన్నారు. అంబేద్కర్ జయంతి రోజైనా ఈనెల 14 లోగా రాజ్యాంగ రక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె. నర్సింగరావు,హోటల్ యూనియన్ నాయకులు ఎర్రి బాబు,ప్రకాష్, అసంఘటితరంగ కార్మిక నాయకులు చంద్రమౌళి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం.చంటి తదితరులు పాల్గొన్నారు.

ఎంవిపి కాలనీ:వైసిపి ఎస్‌సి విభాగం జిల్లా అధ్యక్షులు బోని శివరామకృష్ణ ఆధ్వర్యంలో మద్దిలపాలెం కృష్ణా కాలేజ్ రోడ్డులో వైఎస్ఆర్‌సిపి పార్టీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రాం జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి , జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ జగ్జీవన్ రాం చిత్ర పటానికి నివాళి అర్పించడం జరిగింది. మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, సమన్వయకర్త శ్రీనివాస్ దేవన్ రెడ్డి, పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ అధ్యక్షులు జాన్ వెస్లీ పాల్గొన్నారు.

డ్రైయినేజీలో పూడికతీత చేపట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని డొంకాడ ఎస్సీ కాలనీలో డ్రైనేజీలో పూడికతీత చేపట్టి, మురుగునీరు పోయే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు డిమాండ్ చేశారు. శనివారం కాలనీవాసులతో కలిసి అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీని పరిశీలించారు. డ్రైనేజీ సక్రమంగా లేకపోవడంతో పడుతున్న ఇబ్బందులను కాలనీ వాసులు అప్పలరాజు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, గత పది నెలల నుండి డ్రైనేజీ చెత్తాచెదారంతో నిండి, మట్టి పేరుకు పోవడంతో మురుగునీరు బయటకు వెళ్లలేదన్నారు. పూడిక పేరుకుపోవడంతో మురుగునీరంతా కాలువలో ఉండిపోయి అపరిశుభ్రంగా ఉందన్నారు. దీంతో దోమలు ప్రబలి కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి, డ్రైనేజీల్లో పూడికతీత తీయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆనందరావు, నూకరాజు, నాని, గణపతి,అప్పలనర్స తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న అప్పలరాజు

మాట్లాడుతున్న మాజీ ఎంపిటిసి శ్రీనివాసరావు

సిమెంట్ బల్లలు ఏర్పాటు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట :మండలంలోని దిబ్బిడి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజల అవసరాల మేరకు అనువైన ప్రదేశాల్లో కూర్చునేందుకు సిమెంట్ బల్లలను గ్రామానికి చెందిన పలువురు దాతల సహకారంతో శనివారం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటీసీ సభ్యుడు గొన్నాబత్తుల శ్రీనివాసరావు మాట్లాడుతూ, గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు స్థానిక పంచాయతీ కార్యాలయం, బుద్ధిని విగ్రహం, ఎన్టీఆర్ విగ్రహం వద్ద 12 సిమెంటు బల్లలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిమెంట్ బల్లలు ఏర్పాటుకు సహకరించిన దాతలను ఆయన అభినందించారు. గ్రామ అభివృద్ధిలో యువత, స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్ని పైడిరాజు, శానాపతి శ్రీను, ముమ్మిన సూరిబాబు, ముమ్మిన నాగరాజు, పెదిరెడ్డ రాజు, గాలి సూరిబాబు, మణికంఠ పాల్గొన్నారు.

తాగునీటి తొట్టెలను త్వరితగతిన నిర్మించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల పొలాల్లో పశువులు తాగేందుకు తాగునీటి తొట్టెల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడీవో డి సీతారామరాజు సూచించారు. మండలం లోని గుల్లిపాడు గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. తాగునీటి తొట్టెల నిర్మాణాలను పరిశీలించారు. పలు సూచనలు చేసారు. అనంతరం సంపద తయారీ కేంద్రంలో వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలించారు. గ్రామంలో తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి, సంపద కేంద్రానికి తరలించి సంపదను సృష్టించుకోవాలన్నారు. తడి పొడి చెత్త సేకరణ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఇ ఓపిఆర్‌డి శ్రీను, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఎంపిడిఒ

స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

- రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు - ట్యాక్స్ పేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: అధిక విద్యుత్ చార్జీలకు కారణమైన స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగించవద్దని, ఏప్రిల్ నెల నుండి 15శాతం పెంచుతున్న ఆస్తి పన్నులను తగ్గించాలని ట్యాక్స్ పేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు ఆఫీసులో రౌండ్ టేబుల్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా టాక్స్ పేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే.త్రిమూర్తులురెడ్డి మాట్లాడుతూ, విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆస్తి పన్నుల(ఇంటి పన్నుల)ను వెంటనే తగ్గించాలన్నారు. ఇంటి పన్నులు, కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగదని పలువురు వక్తలు తెలిపారు. స్మార్ట్ మీటర్లు ఎట్టి పరిస్థితుల్లో ఇళ్లకు బిగించడానికి ఆమోదించమని వాటిని తిరస్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు మారినా పాలసీలు మారలేదని అర్థం అవుతుందన్నారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచినప్పుడల్లా ఇంటి పన్నులను పెంచడం ఆందోళనకరమని తెలిపారు. ఇటుపన్ను ప్రభావం అద్దెదారులపై కూడా పడుతుందని తెలిపారు. ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్టి ఎంప్లాయిస్ అధ్యక్షులు ధనార్జున్,యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు గాయత్రి, టాక్స్ పేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ శివ నారాయణ రాజు, కార్యవర్గ సభ్యులు జోగినాయుడు, స్వేరో నెట్వర్క్ రాష్ట్ర నాయకుడు చిట్టియ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ట్యాక్స్ పేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

గ్రూప్ - 2లో రవి ప్రతిభ

-కూలి పనులు చేసుకుంటూ చదివించిన తల్లి

ప్రజాశక్తి-కొత్తకోట:రావికమతం మండలం మర్రివలస గ్రామానికి చెందిన ఎలిశెట్టి రవి గ్రూప్ 2 పరీక్షల్లో 300 మార్కులకు గాను 230 మార్కులు సాధించాడు. గ్రామానికి చెందిన రవి సాధారణ కష్టపడి చదివి ఇంతటి ఘనత సాధించడంతో తల్లితోపాటు పలువురు గ్రామస్తులు అభినందించారు. శనివారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు...రవి తండ్రి వరహాలు కొన్నాళ్ల కిందట మృతి చెందాడు. తల్లి పాప వ్యవసాయ కూలి పనులు చేస్తూ రవిని కష్టపడి చదివించింది. 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు ఉత్తమ ఫలితాలు సాధించిన రవి ఆ పై గ్రూప్ 4,, రైల్వే, ఎస్సై పోస్టులకు అర్హత పరీక్షలు రాసి కొద్దిలో ఫలితాలు సాధించలేకపోయాడు. అయినా నిరుత్సాహపడకుండా మరింతగా శ్రద్ధ చూపి గ్రూప్ 2 కి శిక్షణ పొందాడు. కాకినాడలోని సూరంపాడు ఆదిత్య కళాశాల లో టెస్ట్ లు రాసి ఆపై ఈ ఏడాది ఫిబ్రవరి 23న జరిగిన గ్రూప్ 2 పరీక్ష కు హాజరు అయ్యాడు. శుక్రవారం రాత్రి ఫలితాలు వెలువడ్డాయి. 300 మార్కులకు గాను ఏకంగా 230 మార్కులు రావడంతో రవి కష్టానికి తగిన ఫలితం లభించిందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తల్లితో రవి

సత్యనారాయణ, డైరెక్టర్లను సత్కరిస్తున్న నేతలు

మార్కెట్ యార్డ్ చైర్మన్‌కు సత్కారం

ప్రజాశక్తి -నక్కపల్లి:పాయకరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ గా మండలంలోని దేవవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ నియామక మయ్యారు. ఈ సందర్భంగా నక్కపల్లి టిడిపి కార్యాలయంలో శనివారం కూటమి నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణను, పలువురు డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి, పాయకరావుపేట, కోటవురట్ల మండలాల టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను, జనసేన నాయకులు గెడ్డం బుజ్జి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు పాల్గొన్నారు.

వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ గాదె

ప్రజాశక్తి -నక్కపల్లి: ఉపమాక వెంకన్నను శనివారం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు దర్శించుకున్నారు. పిఆర్ టియు సంఘ నేతలు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు జిల్లా అధ్యక్షులు గోపినాథ్, యూనియన్ మండల అధ్యక్షులు తోడవు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ప్రగడ శివాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. చలపతిరావు, జిల్లా ఉపాధ్యక్షులు డి.వి. సన్యాసిరావు, జిల్లా కార్యదర్శులు, డి. నాగాచారి, ఎమ్. శ్రీధర్ పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న గాదె

నాటు సారా శిబిరాలపై దాడులు

ప్రజాశక్తి-పెదబయలు:జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం నాటు సారా శిబిరాలపై సంబంధిత అధికారులు దాడులు నిర్వహించారు. మండలం లో కుంతుర్ల పంచాయతీ బోయితెలి లంక గ్రామంలో నాటు సారా తయారీపై ముందస్తు సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు.సారాను విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు.

రోడ్లు నిర్మించే వరకూ దశలవారీగా పోరాటం : సిపిఎం

ప్రజాశక్తి- మాడుగుల:మండలంలో శంకరం పంచాయతీ పరిధిలో తాడివలస, గొప్పూరు, రాయిపాలెం, రాజంపేట, వెలగలపాడు, కోత్తవలస, మామిడిపాలెం గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని, కోత్తవలస, తాడివలస గెడ్డలపై రెండు బ్రిడ్జిలు నిర్మించే వరకు గిరిజనులతో కలిసి దశలవారీగా ఆందోళన చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న, మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు బిటి దోర పేర్కొన్నారు. శనివారం, స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికల ముందు గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పిస్తామని, నమ్మించి తొమ్మిది నెలలు అవుతున్నా కనీసం పట్టించు కోలేదన్నారు. వర్షం కురిస్తే గెడ్డలు దాట లేక గర్భిణీలు, బాలింతలను డోలీలు కట్టి మోసుకు వస్తున్నారని తెలిపారు. గొట్టివాడ నుండి కోత్తవలస, వెలగలపాడు, గొప్పూరు, తాడి వలస అలాగే రాయిపాలెం, రాజం పేట మీదుగా క్రిష్టంపాలెంకు ే రోడ్డు సౌకర్యం కల్పిస్తే వందలాది మంది గిరిజనులకు రవాణా సౌకర్యం కల్పించ వచ్చునని తెలిపారు.

తాడివలస గెడ్డ దాటలేక గర్భిణీ గెడ్డ వద్దనే ప్రసవించిందని తెలిపారు. వెంటనే ఈ గ్రామాలకు రోడ్డు నిర్మించకుంటే ఆందోళన చేస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కె.భవానీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకన్న

నర్సీపట్నంలో ట్యాంక్ బండ్ నిర్మాణంపై స్పీకర్ సమీక్ష

అధికారులతో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్న

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం నర్సీపట్నంలో ట్యాంక్ బండ్ నిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి మంత్రిగా ఉన్న అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం పెద్ద చెరువును ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయాలని భావించి, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించారు. అప్పట్లో పనులు ప్రారంభమయ్యాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ పనులను ఆపివేయడమే కాకుండా, ట్యాంక్ బండ్ అభివృద్ధి ప్రతిపాదనను రద్దు చేశారు. ప్రభుత్వం రూ.4.50 కోట్ల రూపాయలు రోడ్లు భవనాలు శాఖ ద్వారా నిధులను మంజూరు చేయించారు. ఈ సమావేశంలో స్పీకర్ అధికారులతో మాట్లాడుతూ, త్వరలోనే టెండర్ల ప్రకటన విడుదల చేస్తామని తెలిపారు. నాణ్యత విషయంలోను రాజీపడబోనని స్పీకర్ చెప్పారు. ఈ సమావేశంలో ఆర్డీవో వి.వి.రమణ, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, రోడ్లు, భవనాలు శాఖ అధికారి ఎస్ఈ సుధాకర్, పర్యాటక శాఖ అధికారి కె.రమణ, ఈఈ విద్యాసాగర్, ఏఈ నారాయణరెడ్డి, ఏఈ ప్రసాద్, డిఈ స్వామి, టూరిజం మేనేజర్ ఎస్.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ అయ్యన్నను కలిసిన ఇఒ

నర్సీపట్నం టౌన్:స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును సింహాచలం దేవస్థానం ఈవో సుబ్బారావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏప్రిల్ 8న జరిగే శ్రీవరాహ లక్ష్మీనింహ స్వామి కళ్యాణ మహోత్సవం, ఏప్రిల్ 30న జరిగే చందన ఉత్సవానికి ఆహ్వాన పత్రికను స్పీకర్ దంపతులకు ఈవో అందజేశారు.

ఎఇగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-రావికమతం:రావికమతం విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈగా శ్రీనివాసరావు నూతనంగా నియమితులయ్యారు. ఇక్కడ గా పనిచేసిన నందన్ పార్వతీపురం బదిలీ కావడంతో ఆయన స్థానంలో శ్రీనివాసరావు రావిక మతం సబ్ స్టేషన్ ఏఈగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పని చేస్తానని ఆయన తెలిపారు. మండలంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

నాగబాబును సత్కరిస్తున్న నాయకులు

ఎమ్మెల్సీ నాగబాబుకు సత్కారం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబును జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర పిఠాపురంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగబాబుకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు. త్వరలో నర్సీపట్నం నియోజకవర్గ పర్యటకు రావాలని నాగబాబును ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్ పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-డుంబ్రిగుడ:ఈనెల 7న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా సభ ప్రాంగణానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 7న సోమవారం అరకు లోయలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన ఉందన్నారు. అనంతరం డుంబ్రిగుడ మండలంలో ఉప ముఖ్యమంత్రి పర్యటిస్తారన్నారు. మండల వ్యాప్తంగా 120 బీటీ రోడ్లు మంజూరయ్యాయని, ప్రధానంగా చాపరాయి నుంచి పెదపాడు గ్రామానికి బీటీ రోడ్డు మంజూరయ్యిందని తెలిపారు. బీటీ రోడ్డు శంకుస్థాపన ఉప ముఖ్యమంత్రి చేస్తారని చెప్పారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సభ ఉంటుందని చెప్పారు.

ఏర్పాట్లుపై ఆరా తీస్తున్న పిఒ